# న్యాయ పూర్తి వివరణ

న్యాయ పరిధి : మహిళా చట్టాలు
సెక్షన్ పరిధి : క్రిమినల్ నేరాలు
ఉప సెక్షన్ పరిధి : స్త్రీ ధనము

## సంక్షిప్తంగా న్యాయ సమాచారం

నేరపూరితమైన నమ్మకద్రోహం (క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్)

- స్త్రీధనం-పెళ్ళి సమయంలో
- సందర్భంలో ఆమెకు ఇచ్చిన ఏదైనా
- ఎవరైనా వీలునామా ద్వారా ఆమె పేర ఇచ్చిన అస్తి
- ఆమె తల్లిదండ్రులు సోదరులు అత్తింటివారు కానుకగా ఇచ్చిన సొత్తు
- ఇవన్నీ వివాహిత మహిళ ఆస్తిలో భాగమవుతాయి
- మహిళ వీటన్నిటికి సర్వాధికారాలతో కూడిన యజమాని, ఆమె భర్త, అతని కుటుంబ సభ్యులకు వీటిపై ఎలాంటి హక్కులేదు.

## విపులంగా న్యాయ వివరాలు

- మహిళ తన 'స్త్రీధనాన్ని' భద్రంగా ఉంచేందుకు భర్త లేక అత్తమామలకు అప్పగిస్తే వారు ఆ సొత్తుకు ట్రస్టీలు మాత్రమే ఆమె అడిగినపుడు వారు ఆ సొత్తును ఆమెకు అప్పగించాలి. వారు సొత్తును దుర్వినియోగ పరచినా, అమ్మివేసినా, లేక తమ ఉపయోగానికి మార్చుకున్నా.
- వారు నేరపూరితమైన నమ్మకద్రోహానికి (క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్‌కు) పాల్పడినట్లు. అందుకు వారిని ప్రాసిక్యూట్ చేయవచ్చు.
- శిక్ష మూడేళ్ళవరకు జైలు / జరిమానా లేక రెండూ.

క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్

- కాగ్నిజబుల్ నేరం
- బెయిల్ లేదు
- నాన్-కాంపౌండబుల్ సొత్తు విలువ 250 రూపాయలు, ఆలోపు అయితే కోర్టు అనుమతితో ఆస్తి యజమాని ద్వారా కాంపౌండ్ చేయవచ్చు.

## పరిష్కార పద్ధతి

## సెక్షన్ పేరు

సెక్షన్ 406 IPC

## ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి ?

- మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ / మొదటి తరగతి జుడిషియల్ మేజిస్ట్రేట్
- ఎవరైనా పోలీసు స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయవచ్చు.

## కేసు ఫైల్ చేయడం ఎలా ?

మహిళ తన భర్త / అత్తమామలపై క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ ఫిర్యాదును పోలీసు స్టేషన్ లేదా మేజిస్ట్రేట్ కోర్టులో చేయాలి. (ఫిర్యాదు చేయడానికి వివరాల కోసం ఫిర్యాదుల చాప్టర్ చూడండి)

పెళ్ళి సమయంలో తయారు చేసిన కానుకల జాబితా ఇక్కడ ఉపయోగపడుతుంది.

నేరం కొనసాగుతూ ఉంటుంది. మహిళ తన ఆస్తి కోసం డిమాండ్ చేసిన ప్రతిసారీ తాజాగా అంచెలు లెక్కిస్తారు.

## తరువాత

పై కోర్టుకు అపీలు చేయవచ్చు.

## ప్రత్యామ్నాయ పరిష్కారం

స్త్రీ ధనం సొత్తు యొక్క విలువ, రూ. 250 కి మించనిచో, కేసును కోర్టు వారి అనుమతితో రాజీ కుదుర్చుకోవచ్చు.